## అధ్యాయము 36

# ఏశావు యొక్క సంతానము

ఎదోమీయులు అని పిలువబడే ఏశావు యొక్క సంతానముపై 36వ అధ్యాయము దృష్టి సారిస్తుంది. యాకోబు ఎన్నుకొనబడిన రీతిగా ఏశావు ఎన్నుకొనబడకపోయినప్పటికీ కూడా, శేయీరు (ఎదోము) అనే దేశమును ఆయనకు స్వాస్థ్యముగా ఇచ్చి దేవుడు ఇంకను ఆయనను ఆశీర్వదించాడు (ద్వితీ. 2:5, 12, 22; యెహోషువ 24:4). ఇంకా, ఏశావు వంశము ద్వారా దేవుడు ఒక దేశమును నిర్మించి తన వాక్కును నెరవేర్చాడు. ఈ అధ్యాయములో ఇయ్యబడిన ఏశావు యొక్క వంశావళిలో దేవుడు అబ్రాహాము మరియు శారాల నుండి వస్తారు అని వాగ్దానము చేసిన కొందరు "జనముల రాజులు" (17:6, 16) ఉన్నారు.

## ఏశావు యొక్క సొంత కుటుంబము మరియు మనుమళ్లు (36:1-14)

### ఏశావు యొక్క సొంత కుటుంబము (36:1-8)

**[1]ఎదోమను ఏశావు వంశావళి ఇదే, [2]ఏశావు కనాను కుమార్తెలలో హిత్తీయుడైన ఏలోను కుమార్తెయగు ఆదాను, హివ్వీయుడైన సిబ్యోను కుమార్తెయైన అనా కుమార్తెయగు అహొలీబామాను, [3]ఇష్మాయేలు కుమార్తెయు నెబాయోతు సహోదరియైన బాశెమతును పెండ్లియాడెను. [4]ఆదా ఏశావునకు ఎలీఫజును కనెను. బాశెమతు రగూయేలును కనెను. [5]అహొలీబామా యూషును యాలామును కోరహును కనెను. కనాను దేశములో ఏశావునకు పుట్టిన కుమారులు వీరే.**

**[6]ఏశావు తన భార్యలను తన కుమారులను తన కుమార్తెలను తన యింటివారినందరిని తన మందలను తన సమస్త పశువులను తాను కనాను దేశములో సంపాదించిన ఆస్తి యావత్తును తీసికొని తన తమ్ముడైన యాకోబు ఎదుటనుండి మరియొక దేశమునకు వెళ్లిపోయెను; [7]వారు విస్తారమయిన సంపదగలవారు గనుక వారు కలిసి నివసింపలేక పోయిరి. వారి పశువులు విశేషమైయున్నందున వారు పరదేశులై యుండిన భూమి వారిని భరింపలేకపోయెను. [8]అప్పుడు ఏశావు శేయీరు మన్యములో నివసించెను.**

ఏశావు అనగా ఎదోము.

**వచనము 1.** ఆదికాండములోని ప్రధానమైన భాగాలు תּוֹלְדוֹת (*toledoth*) అనే ప్రామాణికమైన పదముచే పరిచయం చేయబడుతుంది, ఈ పదమును ఇక్కడ **వంశావళి**గా అనువదించారు. ఈ జాబితా **ఎదోము** అని పిలువబడే **ఏశావు**ను (25:25, 29, 30 పై గల వ్యాఖ్యలను చూడండి) ఉద్ఘాటిస్తుంది. ఆయన ఎదోమీయులనబడే ప్రజలకు మూలపురుషుడు (36:8, 19, 43).

**వచనము 2, 3. ఏశావు** యొక్క ప్రధానమైన వంశావళి ముగ్గురు భార్యలతో ప్రారంభమౌతుంది. మొదటి ఇద్దరు భార్యలను ఆయన **కనాను కుమార్తెలనుండి తీసుకున్నాడు**: ఒకటి **హిత్తీయుడైన ఏలోను కుమార్తెయగు ఆదా** మరియు రెండవది **హివ్వీయుడైన సిబ్యోను కుమార్తెయైన అనా కుమార్తెయగు అహోలీబామా**. ఏశావు యొక్క మూడవ భార్య **ఇష్మాయేలు కుమార్తెయు నెబాయోతు సహోదరియైన బాశెమతు.** ఆమె భార్యలను గూర్చి మరో రెండు జాబితాలు ఇవ్వబడ్డాయి. ఆదికాండము 26:34లో వాక్యము "హిత్తీయుడైన బేయేరీ కుమార్తె యగు యహూదీతును హిత్తీయుడైన ఏలోను కుమార్తెయగు బాశెమతును" అనువార్ల పేరులు తెలియజేస్తుంది. కనానీయులైన ఈ స్త్రీలకు తోడు, ఆదికాండము 28:9 "ఇష్మాయేలు కుమార్తెయు . . . నెబాయోతు సహోదరియునైన మహలతును" కూడా పెండ్లి చేసికొనెను అని చెప్తుంది.

ఈ జాబితాలలో ఉన్న విభేదాలను గురించి అనేక వివరణలు ఇవ్వబడ్డాయి. (1) యాకోబు (ఇశ్రాయేలు) మరియు ఏశావు (ఎదోము) ఉన్నట్లుగానే పరిశుద్ధ గ్రంథంలో అనేక మందివలె ఏశావు యొక్క భార్యలు కూడా వివిధ పేరులతో చలామణి అయి ఉంటారు. 36:3లో ఉన్న బాశెమతు మరియు 28:9లో ఉన్న మహలతు ఇరువురు కూడా ఇష్మాయేలు కుమార్తెలుగా మరియు "నెబాయోతు" సహోదరులుగా చెప్పబడ్డారు. 36:2లో ఉన్న అదా మరియు 26:34లో ఉన్న బాశెమతు "హిత్తీయుడైన ఏలోను కుమార్తెలు"గా పిలువబడ్డారు. (2) బహుశా ఏశావునకు నలుగురు భార్యలు ఉండి ఉంటారు. ఇది సాధ్యమే, ఎందుకంటే "అహోలీబామా" మరియు "యహూదీతు" అను పేరులు ఒకే పేరుకున్న వివిధ పదక్రమములు కావు. నలుగురు ఎవరంటే *అదా* (36:2), లేదా హిత్తీయుడైన ఏలోను కుమార్తెయగు బాశెమతు (26:34); *అహోలీబామా* (36:2); *బాశెమతు* (36:3), లేదా అబ్రాహాము కుమారుడగు ఇష్మాయేలు కుమార్తె మరియు నెబాయోతు సహోదరియునైన మహలతు (28:9); మరియు హిత్తీయుడైన బేయేరీ కుమార్తెయగు *యహూదీతు* (26:34). (3) లిఖికుడు బహుశా ఈ వాక్య భాగాన్ని పొరపాటుగా వేరు ప్రతిలోనికి ఎక్కించి ఉంటాడు. కొన్నిసార్లు ఇది జరిగింది, ఎందుకంటే అన్ని ప్రాచీన ప్రతులు చేతుల ద్వారా ఎక్కించబడేవి. ఈ ఆలోచనకు మద్దతుగా, సమరియుల ధర్మశాస్త్రములో 36:3, 4, 10, 13, 17 వచనములలో "బాశెమతు" అను పేరునకు బదులు "మహలతు"

అని వ్రాసి ఉంది.[1]

ప్రచురణ క్రమంలో హెబ్రీ గ్రంథము కొంత కోల్పోయి ఉంటుంది. ఉదాహరణకు, 36:2లో "అనా" అనే స్త్రీ "హివ్వీయుడైన సిబ్యోను కుమార్తె [בַּת, *bath*]" అని చెప్తుంది (KJV; NJPSV; ESV చూడండి). అయినప్పటికీ, ఇతర ప్రాచీన సాక్ష్యములు – సమరియుల ధర్మశాస్త్రము, LXX, మరియు సిరియాక్ లతో కలిసి – "కుమారుడు" అని వ్రాయబడి ఉంది (REB; NRSV; NJB చూడండి). ఈ కష్టమును తప్పించుకొనుటకు, కొన్ని అనువాదములు మామూలుగా అహోలీబామా అనునది అనాకు "కుమార్తె" మరియు సిబ్యోనుకు "మనుమరాలు" అని చెప్తున్నాయి (NASB; NIV). ఏదేమైనప్పటికీ, 36:24 "అనా"ను సిబ్యోనుకు "కుమారుని"గా చెప్తున్నట్లు అన్ని అధికారిక అనువాదములు ఒప్పుకుంటాయి. 2వ వచనములో బహుశా లిఖికుడు చేసిన తప్పిదమువలన ఈ సందిగ్ధము వచ్చి ఉంటుంది.[2]

ఈ సమయంలో ఒక ప్రత్యేకమైన కష్టం ఏర్పడుతుంది. 2వ వచనము "సిబ్యోను"ను "హివ్వీయుడు"గా పేర్కొంటే, 20, 21, మరియు 29 వచనములు సిబ్యోనును "హోరీయుడైన శేయీరు కుమారుల"లో ఒకడని చెప్తున్నాయి. ఈ విషయము కొందరిని "హివ్వీయుడు" అనే పదము "హోరీయుడు" అను పదమునకు వేరొక పదక్రమము అని చెప్పుటకు దారితీసింది, కాని దీనికి ఎటువంటి ఆధారము లేదు (10:17లోని వ్యాఖ్యలను చూడండి). దీనికి తోడు, హోరీయులు అనువారు మెసొపొతామియ నుండి సిరియా మరియు పాలస్తీనా ప్రాంతమునకు క్రీ.పూ. రెండవ సహస్రాబ్ది మొదటి భాగములో వలస వెళ్లిన హుర్రీయులతో కలిసి ఉండేవారు[3]; కాని హోరీయులు-హుర్రీయులకు గల సంబంధమును నిర్మించే విషయంలో ఆధారములు అనిశ్చితముగా ఉన్నాయి.

**వచనములు 4, 5.** ఈ వచనములు ఉద్ఘాటనను ఏశావు యొక్క భార్యల నుండి **కనాను దేశములో వారు ఆయనకు కనిన కుమారుల** వైపు త్రిప్పుతున్నాయి. **అదా** అనునది ఏశావు యొక్క జ్యేష్ఠునికి జన్మనిచ్చింది; మరియు ఆయన ఆ బిడ్డకు **ఎలీఫజు**, అనగా "నా దేవుడు [*ఏల్*] జయశీలుడు" లేదా "నా దేవుడు [*ఏల్*] శుద్ధుడు/ప్రకాశించేవాడు,"[4] అనే పేరును పెట్టాడు. ఆయన ప్రాముఖ్యమైన గోత్రపు నాయకుడు అయ్యాడు (36:10-12, 15, 16; 1 దిన. 1:35, 36). "ఎలీఫజు" అనేవాడు యోబు స్నేహితులలో కూడా ఒకడు ఉన్నాడు (యోబు 2:11), ఈయన ఎదోములో ఉన్న తేమాను పట్టణమునకు (యిర్మీయా 49:7, 20) చెందినవాడు. "తేమాను" అనునది పట్టణమునకు పేరు పెట్టక మునుపు ఎలీఫజు కుమారుని పేరు (36:11, 15).

వాక్యము తరువాత **బాశెమతు రగూయేలును**, అనగా "దేవుని [*ఏల్*] యొక్క స్నేహితుడు," కనెను అని చెప్తుంది. ఈ మానుషి కూడా ఒక గోత్రమునకు నాయకుడు అయ్యాడు (36:10, 13, 17; 1 దిన. 1:35, 37). ఆ కాలంలో, "రగూయేలు" అను పేరు స్పష్టంగా ఎదోమీయుల మరియు మిద్యానీయుల

(నిర్గమ. 2:15, 18; సంఖ్యా. 10:29), అలాగే ఇశ్రాయేలీయుల దేశములలో (1 దిన. 9:8) సాధారణ పేరుగా కనబడుతుంది.

**ఆహొలీబామా యూషును యాలామును** మరియు **కోరహును కనెను**. "యూషు" అనగా "[దేవుడు] సహాయము చేయును గాక" అని అర్థము, మరియు అది ఇశ్రాయేలీ పేరు అయ్యింది (1 దిన. 7:10). "యాలాము" అను పేరునకు గల అర్థము అనిశ్చితము, కాని ఈ పేరుగల కుమారుడు కూడా ఒక ప్రాముఖ్యమైన నాయకుడు అయ్యాడు (36:14, 18; 1 దిన. 1:35). "కోరహు" అంటే "బట్టతలగలవాడు" అని కొందరు భావిస్తారు, కాని ఇది సందేహాత్మకమే. ఈ కోరహును గూర్చి మనకు తెలిసినదేమంటే, ఈయన తన సహోదరుల వలెనే గోత్రమునకు నాయకుడు (36:14, 18; 1 దిన. 1:35). ఈ పేరు మరలా వస్తుంది, ఎందుకంటే ఇది ఏశావుకు మనుమడు మరియు ఎలీఫజు కుమారునికి ఇయ్యబడింది (36:16). ఇశ్రాయేలీయులలో "కోరహు" అనే పేరు హెబ్రోను కుమారుని పేరు (1 దిన. 2:43) అలాగే అరణ్యములో మోషేపై అలాగే దేవునిపై తిరుగుబాటు చేసిన అప్రసిద్ధ లేవీయుని పేరు కూడా ఇదే (సంఖ్యా. 16:1-50).

**వచనములు 6-8. తన సహోదరుని ఎదుట నుండి** ఏశావు దక్షిణ దిశగా శేయీరునకు వెళ్లడం తరువాత వివరించబడింది. ఏశావు మరియు యాకోబుల మధ్య వేర్పాటు అనునది వారి తండ్రి మృతిబొందక మునుపు జరిగిందా లేక తరువాత జరిగిందా అనునది స్పష్టం కాదు (35:28, 29). వాక్యభాగములో మునుపు, లాబాను తన కుమార్తెల నుండి మరియు తన మనుమళ్లు మనుమరాండ్ర నుండి మహానాయీములోని గిలాదు పర్వతప్రాంతములో విడిపోయిన తరువాత, శేయీరు దేశములో ఏశావు నొద్దకు యాకోబు దూతలను పంపి గొప్ప దాసదాసీజనముతోను మరియు జంతువులతోను తిరిగి వస్తున్నానని తెలియజేయమని పంపాడు (32:1-5). యాకోబు కనానుకు తిరిగి వచ్చే మునుపు ఏశావు మరియు ఆయన యొక్క నాలుగు వందల మంది మనుష్యులు (32:6) శేయీరులో ఉండి ఉంటారు. ఆ సమయమునకు, ఏశావు యొక్క బలగము శేయీరు నుండి హోరీయులను త్రోలివేయడం ముగించే ఉంటారు (ద్వితీ. 2:12).

అయినను, యాకోబు తన దాసదాసిజనముతోను తన పశువులతోను తన వద్దకు వచ్చే వరకు ఏశావు **తనభార్యలను తన కుమారులను తన కుమార్తెలను తన యింటివారినందరిని తన మందలను తన సమస్త పశువులను తాను కనాను దేశములో సంపాదించిన ఆస్తి యావత్తును తీసికొని** శేయీరునకు కదులుటకు సిద్ధముగా లేడు. ఆ తరువాత మాత్రమే **వారు విస్తారమయిన సంపదగలవారు గనుక వారు కలిసి నివసింపలేక పోయిరి** అనే విషయాన్ని చూశారు, మరియు ఆ దేశము ఈ ఇరు పక్షములను పోషించుటకు సరిపోయినది కాదు.[5] అప్పుడు ఏశావు తనకు కలిగిన సమస్తమును తీసుకొని **శేయీరు మన్యములో నివశించెను** మరియు దక్షిణ కనాను ప్రాంతమును యాకోబునకు (ఇస్సాకునకు ప్రధాన

వారసునిగా, 25:33) వదిలాడు. ఈ ఎడబాటుతో ఈ పెద్ద సహోదరుడు పరిశుద్ధ గ్రంథ చరిత్రలో నుండి నిష్క్రమించాడు.

ఈ విభాగమును రచయిత ఈ అంతిమ వాక్యముతో అమర్చాడు: **ఏశావు అనగా ఎదోము** (36:1 చూడండి). "ఎదోము" అనునది ఏశావునకు మారుపేరుగా ఉంది అలాగే తన సంతానము చేత ఆక్రమించుకొనబడిన ప్రదేశమునకు కూడా పేరుగా ఉంది. "ఎర్రని" అని అర్థము గల ఈ పేరు మృత సముద్రమునకు దక్షిణ భాగమున ఉన్న ప్రాంతమునకు తగినదిగా ఉంది ఎందుకంటే అక్కడ ఎర్ర రాతి నిక్షేపాలు ఏర్పడేవి.

## ఏశావు యొక్క కుమారులు మరియు మనుమళ్లు (36:9-14)

**9శేయీరు మన్యములో నివసించిన ఎదోమీయుల తండ్రియైన ఏశావు వంశావళి ఇదే, 10ఏశావు కుమారుల పేరులు ఇవే. ఏశావు భార్యయైన ఆదా కుమారుడగు ఎలీఫజును ఏశావు భార్యయైన బాశెమతు కుమారుడగు రగూయేలును. 11ఎలీఫజు కుమారులు తేమాను ఓమారు సెపో గాతాము కనజు. తిమ్నా ఏశావు కుమారుడైన ఎలీఫజునకు ఉపపత్ని. 12ఆమె ఎలీఫజుకు అమాలేకును కనెను. వీరు ఏశావు భార్యయైన ఆదా కుమారులు. 13రగూయేలు కుమారులు నహతు జెరహు షమ్మా మిజ్జ; వీరు ఏశావు భార్యయైన బాశెమతు కుమారులు. 14ఏశావు భార్యయు సిబ్యోను కుమార్తెయగు అనా కుమార్తెయునైన అహొలీబామా కుమారులు ఎవరనగా ఆమె ఏశావునకు కనిన యూషు యాలాము కోరహు.**

**వచనము 9.** ఆదికాండములోని ప్రధాన విభాగములకు ప్రయోగించే ప్రామాణిక పరిచయము ఇక్కడ పునరావృతము చేయబడింది; మరలా, *toledoth* అనే పదము **వంశముల కథనములు (వంశావళి)** అని అనువదించబడింది (36:1 చూడండి). ఈ నూతన పేరా (39:9-14) మునుపు ఏశావు యొక్క ముగ్గురు భార్యలు మరియు ఐదుగురు కుమారులను గూర్చి ఇయ్యబడిన సమాచారమును మరలా పునరావృతం చేస్తుంది (36:1-5 చూడండి), మరియు **ఏశావు ఎదోమీయులకు** మూలపురుషుడు అనే విషయాన్ని ఇది గుర్తిస్తుంది (36:1, 8 చూడండి). వారు మునుపు నివశించిన దేశము **శేయీరు మన్యముగా** పిలువబడింది; అది "హోరీయుడైన శేయీరు" వలన ఆ పేరు వచ్చింది (36:20).

**వచనము 10.** వంశావళి చాలా వేగంగా కదులుతుంది, తన ఇద్దరు భార్యల ద్వారా **ఏశావు యొక్క కుమారుల**ను మరలా ప్రస్తావిస్తుంది: **అదా**కు జన్మించిన **ఎలీఫజు** మరియు **బాశెమతు**కు జన్మించిన **రగూయేలు** (36:4 చూడండి).

**వచనము 11.** ఇక్కడ పేర్కొనబడిన మనుమళ్లు అందరు శేయీరులో జన్మించారు. **ఎలీఫజు** ద్వారా ఏశావునకు కలిగిన ఐదుగురు మనుమళ్లు ఇక్కడ పేర్కొనబడ్డారు: **తేమాను**, **ఓమారు**, **సెపో**, **గాతాము** మరియు **కనజు**. తేమాను

బహుశా ఏశావునకు జ్యేష్ఠకుమారుడైన ఎలీఫజుకు జ్యేష్ఠకుమారుడు అయి ఉంటాడు (36:15). "తేమాను" అనగా "దక్షణము"[6]; తరువాత, ప్రవక్తలు ఈ పేరును ఎదోములోని ఒక పట్టణమును లేదా జిల్లాను గురించి ప్రయోగించారు (యిర్మీయా 49:20; యెహెజ్కేలు 25:13; ఆమోసు 1:12; ఓబద్యా 9; హబక్కూకు 3:3). యోబు స్నేహితులలో ఒకరు తేమానీయుడైన ఎలీఫజు (యోబు 2:11); మరియు యోబు కూడా ఊజు దేశమునకు చెందినవాడు (యోబు 1:1), ఇది యిర్మీయాచే ఎదోము ప్రజలు ("కుమార్తె") నివశించే స్థలముగా గుర్తించబడింది (విలాప. 4:21).

ఓమారు, సెపో, మరియు గాతాము అనువారిని గూర్చి అంతగా తెలియదు, మరియు వారి పేరులకు గల అర్థాలు గుప్తముగా ఉన్నవి. కేనజు అనే పదము ఆదికాండము 15:19లో ఉన్న కనిజ్జీయులకు సంబంధించినదిగా ఉంది. దీనికి తోడు, ఆయన ప్రజలు సంఖ్యాకాండము 32:12లో తెలుపబడిన యూదా గోత్రము ఒకదానితో అనుబంధం కలిగినదిగా ఉంది.[7]

**వచనము 12. ఎలీఫజు**కు **అమాలేకు** అనే ఆరవ కుమారుడు, **తిమ్నా** అనబడే **ఉపపత్ని** ద్వారా కలిగాడు (36:22పై వ్యాఖ్యలను చూడండి).[8] ఆమె ఎలీఫజుకు సంపూర్ణ భార్యకంటే కూడా సగం భార్యే గనుక, కొందరు అమాలేకును అక్రమ కుమారునిగా పరిగణిస్తారు.[9] ఈ ఉదంతమే ఇశ్రాయేలీయులు అమాలేకీయులపై తిరుగుబాటు చేయుటకు దోహదపడినదని వారు విశ్వసిస్తారు.[10] ఈ ఆలోచన అంత సరియైనదిగా అనిపించదు, ఎందుకంటే ఇశ్రాయేలులోని నాలుగు గోత్రములు యాకోబు యొక్క ఇద్దరు ఉపపత్నుల నుండి ఉద్భవించారు (30:3-13). ఇశ్రాయేలీయులకును అమాలేకీయులకును మధ్య విరోధాన్ని సృష్టించడానికి కారణం ఏమిటో మనకు అటువంటి సమాచారము లేదు; కాని రెచ్చగొట్టకుండానే అమాలేకు యొక్క సంతానము వారు అరణ్యములో ఉన్నప్పుడు ఇశ్రాయేలీయులపై దాడి చేశారు అని పరిశుద్ధ గ్రంథ కథనము చెప్తుంది (నిర్గమ. 17:8-16; సంఖ్యా. 24:20). వారి మధ్యగల వైరం కొన్ని శతాబ్దాల తరబడి తరచుగా కొనసాగింది, ఆఖరుగా అమాలేకీయులలో మిగిలిన వారు హిజ్కియా కాలంలో ఇశ్రాయేలీయుల చేతిలో నాశనమయ్యారు (క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దంలో; 1 దిన. 4:41-43).

**వచనము 13.** ఏశావు మరియు బాశెమతులకు జన్మించిన **రగూయేలు** నలుగురు **కుమారులకు** తండ్రి అయ్యాడు: **నహతు, జెరహు, షమ్మా,** మరియు **మిజ్జ** (1 దిన. 1:37 చూడండి). "నహతు" అను పేరునకు గల అర్థము తెలియనిది, కాని తరువాతి ఇశ్రాయేలీయులలో లేవీ గోత్రమునకు చెందిన కొందరు ఇదే పేరును ఇవ్వబడ్డారు (1 దిన. 6:19, 26; 2 దిన. 31:13). "జెరహు" అనగా "ఉదయించడం, ప్రకాశించడం,"[11] మరియు యూదా మరియు తామారులకు జన్మించిన కవల పిల్లలలో ఒకరి పేరు ఇది (38:30; 46:12; మత్తయి 1:3). "షమ్మా" అనే పేరుపై ఉన్న ఆలోచనలు అన్నియు కేవలం ఊహాజనికమైనవే. ఈ

పేరు దావీదు సహోదరులలో ఒకరికి ఉంది (1 సమూ. 16:9; 17:13) మరియు ఆయన శూరులలో ఇద్దరికీ ఈ పేరు ఉంది (2 సమూ. 23:11, 25). "మిజ్జ" అనే పేరునకు గల అర్థము అనిశ్చితము.

**వచనము 14.** ఆఖరుగా, ఏశావు భార్యయైన **అహొలీబామా** ముగ్గురు **కుమారులకు** జన్మనిచ్చింది: **యూషు, యాలాము,** మరియు **కోరహు** (36:5 చూడండి). ఇక్కడ కాని లేదా 36:18లో కానీ మనుమళ్లు ఎవరూ పేర్కొనబడలేదు.

## ఏశావు యొక్క వారసులలో నాయకులు (36:15–19)

**15ఏశావు కుమారులలో వీరు నాయకులు; ఏశావు ప్రథమ కుమారుడైన ఎలీఫజు కుమారులు, తేమాను నాయకుడు, ఓమారు నాయకుడు, సెపో నాయకుడు, కనజు నాయకుడు, 16కోరహు నాయకుడు, గాతాము నాయకుడు, అమాలేకు నాయకుడు. వీరు ఎదోము దేశమందు ఎలీఫజు నాయకులు. వీరు ఆదా కుమారులు. 17వీరు ఏశావు కుమారుడైన రగూయేలు కుమారులు, నహతు నాయకుడు జెరహు నాయకుడు షమ్మా నాయకుడు మిజ్జ నాయకుడు; వీరు ఎదోము దేశమందు రగూయేలు సంతానపు నాయకులు. వీరు ఏశావు భార్యయైన బాశెమతు కుమారులు. 18వీరు ఏశావు భార్యయైన అహొలీబామా కుమారులు, యూషు నాయకుడు యగ్లాము నాయకుడు కోరహు నాయకుడు; వీరు అనా కుమార్తెయు ఏశావు భార్యయునైన అహొలీబామా పుత్రసంతానపు నాయకులు.**
**19ఎదోమను ఏశావు కుమారులు వీరు. వారి వారి సంతానపు నాయకులు వీరు.**

**వచనములు 15–19.** ఈ విభాగము **ఏశావు కుమారులు మరియు నాయకులను** సూచిస్తూ ప్రారంభమవుతుంది మరియు ముగుస్తుంది ("ఏశావు యొక్క సంతతి"; NIV). ప్రతి సమూహము ఏశావు యొక్క ప్రత్యేకమైన భార్య నుండి వచ్చిన వారసుల ప్రకారం ఏర్పాటుచేయబడినది. మొదటి సమూహము **ఆదా** నుండి **ఎలీఫజు** ద్వారా వచ్చిన, ఏశావు యొక్క పెద్ద కుమారుడు. ఎలీఫజు ఏడుగురు అధికారులకు తండ్రి ఆయెను: **తేమాను, ఓమారు, సెపో, కనజు, కోరహు, గతాము** మరియు **అమాలేకు** (36:15, 16). 36:11, 12లో ఉన్నట్లు పేర్లు వాస్తవంగా ఒక్కటే, "కోరహు" మొదటి జాబితాలో కనిపించలేదు మరియు "కనజు" మరియు "గతాము" యొక్క క్రమము తలక్రిందులైంది. రెండవ సమూహము **రగూయేలు** ద్వారా ఎశావు భార్య బాశెమతు సంతతి. నలుగురు నాయకులు తెలుపబడ్డారు: **నహతు, జెరహు, షమ్మా,** మరియు **మిజ్జ** (36:17; 36:13 చూడండి). మూడవ సమూహము **అహొలీబామా** కుమారులను కలిగి ఉంది. ముగ్గురు నాయకుల పేర్లు ఇవ్వబడెను: **యూషు, యగ్లాము, కోరహు** (36:18; 36:14 చూడండి). మొదటి రెండు సముహాలూ ఏశావు యొక్క కుమారులు

మరియు మనవళ్లు (నాయకులుగా మనవళ్లు) జాబితాలో ఉండగా, ముడవ సమూహములో కేవలం కుమారులు మాత్రమే పేర్కొనబడెను (నాయకులైనవారు).

**నాయకుడు** (אַלּוּף, *'allup*) అను పదము ఈ అధ్యాయములో చాలాసార్లు కనబడుతుంది, మరియు 1 దినవృత్తాంతములు 1:51–54లో సంక్షిప్తమైన సమాంతర వాక్యాలలో అదే శీర్శిక తరచుగా ఉపయోగించబడెను. ఎక్కడైతే *'allup*ని పాత నిబంధనలో "నాయకుని"గా అనువదించారో, అది ఎదోము గిరిజన నాయకులను సూచిస్తుంది (నిర్గమ. 15:15 చూడండి).

ఈ నాయకుల జాబితా ఎందుకు ఏశావు కుమారుల (సంతతి) యొక్క పట్టికలో చేర్చబడియున్నది? *'allup* ("నాయకుడు") అను పదము, బహుశా మాతృ నామవాచకము אֶלֶף (*'elep*, "వెయ్యి") నుండి ఉద్భవించినది, ఒక తరగతిని వర్ణించడానికి వాడే ఒక పదం అయినది, ఒక "వెయ్యి మందికి పాలకుని"[12] సూచిస్తుంది. ఆదికాండము 36:15–19, అప్పుడు, కేవలం ఒక కుటుంబము యొక్క వంశావళి మాత్రమే కాదు, కాని విస్తరించిన కుటుంబాలకు పాలకులుగా పనిచేయు ఒక రాజకీయ "నాయకుల" యొక్క వంశము.[13]

## హోరీయుడైన శేయీరు యొక్క కుమారులు మరియు నాయకులు (36:20–30)

**[20]ఆ దేశ నివాసులైన హోరీయుడైన శేయీరు కుమారులు, లోతాను శోబాలు సిబ్యోను అనా [21]దిషోను ఏసెరు దీషాను. వీరు ఎదోము దేశమందు శేయీరు పుత్రులైన హోరీయుల నాయకులు. [22]లోతాను కుమారులు హోరీ హేమీము; లోతాను సహోదరి తిమ్నా [23]శోబాలు కుమారులు అల్వాను మానహదు ఏబాలు షపో ఓనాము [24]సిబ్యోను కుమారులు అయ్యా అనా; ఆ అనా తన తండ్రియైన సిబ్యోను గాడిదలను మేపుచుండి అరణ్యములో ఉష్ణధారలు కనుగొనినవాడు. [25]అనా సంతానము దిషోను అనా కుమార్తెయైన అహోలీబామా. [26]దిషోను కుమారులు హెమ్దాను ఎష్బోను ఇత్రాను కెరాను [27]ఏసెరు కుమారులు బిల్హాను జవాను అకాను. [28]దీషాను కుమారులు ఊజు అరాను. [29]హోరీయుల నాయకులు, లోతాను నాయకుడు శోబాలు నాయకుడు సిబ్యోను నాయకుడు అనా నాయకుడు [30]దిషోను నాయకుడు ఏసెరు నాయకుడు దీషాను నాయకుడు. శేయీరు దేశమందలి వారి నాయకుల చొప్పున వీరు హోరీయుల నాయకులు.**

ఏశావు యొక్క సంతతిని గుర్తించుటకు సమస్య, ఈ అధ్యాయము ప్రారంభములో, శేయీరు మరియు హోరీయుల యొక్క వంశక్రమమునకు సంబంధించి మరింత తిక్ష్ణమైంది. అధ్యాయము చివరి వరకూ ఈ సమస్య

కొనసాగింది. 36వ అధ్యాయములో ఇప్పటికే ఇచ్చిన అదే వంశక్రమములు తప్ప చాలా వరకు పేర్లు తెలియవు మరియు అవి 1 దినవృత్తాంతము గ్రంథములో కనబడెను. ఈ వ్యక్తులను గూర్చిన చర్చ పితరులపైన, నామమాత్రపు బైబిలులోని పాత్రల యొక్క పేర్లుగలవారిపైన లేక బైబిల్ చరిత్రలో ప్రాముఖ్యమైన పాత్రలు కలిగియున్న కుటుంబాలపైన దృష్టి పెడుతుంది.

**వచనము 20, 21.** ఏశావు మరియు తన కుమారులు వాటిని కోల్పోక ముందు **శేయీరు హోరీయుల యొక్క కుమారులు** అసలైన **దేశ నివాసులు** (ద్వితీ. 2:12, 22). "హోరీయులు" అను పేరు యొక్క శబ్దలక్షణము చర్చనీయాంశముగా ఉంది, కానీ కొందరు "రంధ్రము" లేదా ఒక "గుహ" అని అర్థమునిచ్చు חוֹר (*chor*)తో దీనిని పోలుస్తారు (1 సమూ. 14:11 చూడండి). ప్రారంభములో హోరీయులు గుహలలో నివసించి ఉండవచ్చు,[14] అవి వారి భూభాగంలో అధికముగా ఉండేవి (యిర్మీయా 49:16; ఓబద్యా 3).

ఆ దేశమును ఆక్రమించిన ఏశావు యొక్క కుమారులు హోరీయులను పూర్తిగా నాశనం చేసి ఉండరు, తేటగా అనేక వంశాలు తప్పించబడి మరియు ఏశావు యొక్క సంతతిని వివాహములు చేసుకొనిరి. ఆదికాండము 36:9–19 ఎదోమీయుల వంశ జాబితాను తెలుపుతుంది, అయితే 36:20–30 హోరీయుల వంశ జాబితాను తెలుపుతుంది. ఏశావు కుటుంబముతో ఈ కుటుంబము కలిసిపోయింది కాబట్టి, 1 దినవృత్తాంతములు 1:38–42లో కుడా కనిపించు ఈ వంశావళి అవసరమైయ్యింది.

ఇక్కడ ఏడుగురు హోరీయుల నాయకులు తెలుపబడినారు: **లోతాను, శోబాలు, సిబ్యోను, అనా, దిషోను, ఏసెరు** మరియు **దిషోను.** ఈ పేర్లలోని రెండు పేర్లు తరువాత పాత నిబంధనలో దేవుని ప్రజలచేత ఉపయోగించబడెను. యుదాగోత్రపు సభ్యుడైన కాలేబు సంతతికి **శోబాలు** అను పేరు ఇవ్వబడినది (1 దిన. 2:50, 52; 4:1, 2). ఈ ఇద్దరు వ్యక్తులు "సంబంధిత వ్యక్తులు"[15] అగుటకు సాధ్యమవుతుంది. అనేక అక్షరక్రమములు గల **ఏసెరు** ఒక ప్రముఖ పేరు మరియు "సహాయము"[16] అని దీని అర్థము. ఇది తరువాత యుదాలో (1 దిన. 4:4), ఎఫ్రాయిములో (1 దిన. 7:21), మరియు గాదులో ఉపయోగించబడెను. గాతీయ "ఏసెరు," "దావీదు మీదకు వచ్చిన" ఒక శిక్షణ పొందిన యుద్ధ వీరుడు మరియు నాయకుడు (1 దిన. 12:9). బబులోను చెర నుండి తిరిగి వచ్చిన తరువాత, యెరూషలేములో ఒక యాజకుని వలె, మిస్పా యొక్క ఒక నాయకునికి ఈ పేరు ఉండెను (నెహెమ్యా 3:19; 12:42).

**వచనము 22.** 36:22–28లో హోరీయ వారసులలో **లోతాను కుమారులతో** ప్రారంభించి, ఏడుగురు నాయకులు తెలుపబడినారు. మొదట తెలుపబడినవాడు **హోరీ,** ఇతని పేరు తన ప్రజల మాదిరిగానే ఉంది ("హోరీయులు"). మిగిలిన చోట్ల, "హోరీ" అను పేరు షిమ్యోను యొక్క గోత్రములో ఒక మనుష్యునితో సంబంధం కలిగి ఉంది; అతని కుమారుడు గూఢచారులుగా కనానుకు వెళ్లిన పన్నెండు

మందిలో ఒకడు (సంఖ్యా. 13:5).

లోతాను యొక్క మరియొక కుమారుడు **హేమీము.** ఈ పేరు యొక్క అర్థము తెలియదు, కానీ 1 దినవృత్తాంతములు 1:39లో "హోమాము"గా ఉచ్చరించబడెను. ఇటువంటి అక్షరాములలో స్వల్ప మార్పులు ఒకవేళ లేఖరి యొక్క తప్పులు మూలంగా లేదా మెసోరేట్స్ యొక్క భాగాములోని అస్థిరత అయి ఉండవచ్చు (తరువాత హెబ్రీ వాక్యాలలో అచ్చులను చేర్చినవారు).

**లోతాను యొక్క సహోదరి తిమ్నా** అని అసాధారణ గమనికతో 22వ వచనము ముగుస్తుంది. ఈ స్త్రీని పేర్కొనుటలో రచయిత యొక్క ఉద్దేశము హోరీయులకు మరియు ఏశావు యొక్క వంశక్రమమునకు మధ్య సంబంధము కలుపుటకు మాత్రమే. 36:12 ప్రకారము, ఏశావు యొక్క కుమారుడు ఎలీఫజు తిమ్నాను ఉపపత్నిగా తీసుకొనెను.

**వచనము 23.** తరువాత **శోబాలు యొక్క కుమారులు** ఐదుగురు తెలుపబడెను. 1 దినవృత్తాంతములు 1:40లో, **అల్వాను** "అలియను"గా మరియు **షఫో** "షెఫో"గా పేర్కొనబడెను. **మానహదు** పేరునకు బహుశా "విశ్రాంతి ప్రదేశము" అని అర్థము (1 దిన. 8:6)[17]; మరియు ఇది బహుశా సంసోను యొక్క తండ్రి మానోహకు సంబంధించినది (న్యాయాధి. 13:2). శోబాలు యొక్క మరియొక కుమారుడు **ఏబాలు,** మరియు ఆ పేరు కనాను కేంద్రభాగము ఉత్తరదిక్కున షెకెములో ఒక ముఖ్యమైన పర్వతమును సూచిస్తుంది (ద్వితీ. 11:29; 27:13). "ఏబాలు" తరువాత బహుశా ఎదోమీయులు మరియు ఇశ్రాయేలీయుల మధ్య మరొక బంధాన్ని అందిస్తుంది. **ఓనాము,** "బలము" అని అర్థము అయిఉండవచ్చు, ఇది కుడా యూదా గోత్రములో ఒక పేరుగా కనిపిస్తుంది (1 దిన. 2:26, 28).

**వచనము 24. సిబ్యోనుకు ఇద్దరు కుమారులు** ఉండెను. ఒకనికి **అయ్యా** అని పేరుపెట్టెను, దీనికి "గద్ద" లేదా "డేగ" అని అర్థము (లేవీ. 11:14; ద్వితీ. 14:13; యోబు 28:7). రాజైన సౌలు యొక్క ఒక ఉపపత్ని యొక్క తండ్రి పేరు కుడా ఈ పేరు గలవాడు (2 సమూ. 3:7; 21:8, 10, 11). సిబ్యోను యొక్క మరొక కుమారుడు **అనా,** ఇతడు 36:20, 25లో ఉన్న తన మామయ్య అనా నుండి వేరైనవాడు. పాఠకుడు ఈ ఇద్దరు మనుష్యులను గూర్చి కంగారుపడకుండా చేయుటకు, వ్యాఖ్యాత ఈ యువ వ్యక్తిని గూర్చి అధనపు-సమాచారము ఇచ్చాడు: అతడు **అనా తన తండ్రియైన సిబ్యోను గాడిదలను** మేపుచుండి **అరణ్యములో ఉష్ణధారలు కనుగొనినవాడు.** יֵמִם (*yemim*) అను హెబ్రీ పదము "ఉష్ణధారలు"గా అనువదించబడెను, పాత నిబంధనలో కేవలం ఇక్కడ మాత్రమే కనబడుతుంది, గనుక దీని అర్థము తెలియదు. చాలా ఆంగ్ల అనువాదములు ఈ పదమును "ఉష్ణధారలు" అని అనువదించాయి (లాటిన్ వల్గేట్ ఆధారముగా), ఇతర అనువాదాలలో "నీళ్లు" అని (NAB; NKJV), "ఒయాసిస్" (CEV), లేదా "మ్యూల్స్" (KJV; NEB) అని ఉంది.

**వచనము 25. అనా యొక్క సంతానము** చేర్చబడెను. ఈ "అనా" సిబ్యోను

యొక్క సహోదరుడు, మరియు అందువలన చిన్న అనా యొక్క మామయ్య (36:24). అతనికి కుమారుడుండెను, **దిషోను,** ఇతనికి కుడా తన పేరుగల ఒక మామయ్య ఉన్నాడు (36:21), మరియు **అహోలీబామా** అను పేరుగల ఒక **కుమార్తె.** మొదటి చూపులో, ఈ స్త్రీ ఏశావు యొక్క భార్యలలో ఒకదానిగా కనిపిస్తుంది. అయితే, ఆ ప్రత్యేకమైన అహోలీబామా "అనా యొక్క కుమార్తె, మరియు సిబ్యోను యొక్క మనవరాలు" (36:2, 24). స్పష్టంగా, ఈ స్త్రీ అదే పేరును పెట్టుకున్న ఒక బంధువు.

**వచనము 26. హోరీయుల** యొక్క వంశావళి పేర్ల జాబితా **దిషోను యొక్క కుమారులు** కొనసాగించిరి: **హెమ్దాను, ఎష్బాను, ఇత్రాను,** మరియు **కెరాను.** 1 దినవృత్తాంతములు 1:41లో "హెమ్దాను" "హమ్రాను"గా కనబడుతుంది. ఈ నాలుగు పేర్లలో, "ఇత్రాను" మాత్రమే ఆదికాండము 36 మరియు 1 దినవృత్తాంతములు 1కి బయట కనబడుతుంది. ఇది కుడా అషేరు గోత్రపు ఇశ్రాయేలీయుడు ఒకడు పెట్టుకొనిన పేరు (1 దినవృత్తాంతములు 7:37).

**వచనము 27. ఏసెరు యొక్క కుమారుల యొక్క** జాబితా **బిల్హాను** కలిగి ఉంది, ఇది తరువాత బెన్యామీను యొక్క సంతతిలో కనిపించింది (1 దినవృత్తాంతములు 7:10). **అకాను** 1 దినవృత్తాంతములు 1:42లో "యహకాను"గా తెలుపబడింది. "బెనేయాకాను" అను గురుతులో ఈ పేరు కనిపిస్తుంది ("అకాను యొక్క కుమారులు" అని అర్థము), ఎదోములో లేక సమీపంలో ఇశ్రాయేలీయులు అరణ్య సంచార సమయంలో స్థావరమును ఏర్పరచుకున్న ఒక ప్రదేశము (సంఖ్యా. 33:31, 32; ద్వితీ. 10:6). తరువాతి వాక్యభాగము దీని గుర్తింపును విశదపరిచింది, "బేరోత్-బెనేయాకాను" అనగా "అకాను యొక్క కుమారుల బావులు" అని అర్థము.

**వచనము 28. దీషాను యొక్క కుమారుల**తో హోరీయుల యొక్క జాబితా ముగుస్తుంది: **ఊజు మరియు అరాను.** పాత నిబంధనలో ఏ ఇతర వ్యక్తులు "అరాను" అని పిలువబడినట్లు కనబడలేదు. ఇంకా "ఊజు" హోరీయుడైన శేయీరు వంశక్రమముతో గుర్తించబడినది, "ఊజు" అని పిలువబడే అరామీయుడైన ఒక మనుష్యుడుండెను – అరాము యొక్క ఒక సంతతి, నోవహు యొక్క మనుమడు (10:23; 1 దినవృత్తాంతములు 1:17); అబ్రాహాము సహోదరుడైన నాహోరు కుమారునికి తన భార్య మిల్కా ద్వారా ఈ పేరు ఇవ్వబడెను (22:20, 21). యోబు యొక్క నివాస ప్రదేశము "ఊజు దేశములో" ఉంది (యోబు 1:1) అను వాదన కొనసాగుతూ ఉంది, కానీ అతడు ఎదోములో నివసించి ఉండవచ్చు (10:23 యొక్క వివరణనలను చూడండి).

**వచనములు 29, 30.** ఈ వచనములు ఈ విభాగమునకు ఆధారముగా పనిచేసినది (36:20–30). అవి 36:20, 21లోని **హోరీయుల నాయకుల** యొక్క పేర్లను పునరావృతం చేసాయి. వీరు హోరీయుల వంశములను ముందుకు నడిపించినట్లుగా ఈ వాక్యము సూచిస్తుంది.

# ఎదోము యొక్క రాజులు మరియు నాయకులు (36:31–43)

## ఎదోము యొక్క రాజులు (36:31–39)

**[31]మరియు ఏ రాజైనను ఇశ్రాయేలీయుల మీద రాజ్య పరిపాలన చేయకమునుపు, ఎదోము దేశములో రాజ్యపరిపాలన చేసిన రాజులెవరనగా [32]బెయోరు కుమారుడైన బెల ఎదోములో రాజ్యపరిపాలన చేసెను. అతని ఊరు పేరు దిన్హాబా. [33]బెల చనిపోయిన తరువాత బొస్రా వాడైన జెరహు కుమారుడగు యోబాబు అతనికి ప్రతిగా రాజాయెను. [34]యోబాబు చనిపోయిన తరువాత తేమనీయుల దేశస్థుడైన హుషాము అతనికి ప్రతిగా రాజాయెను. [35]హుషాము చనిపోయిన తరువాత మోయాబు దేశమందు మిద్యానును కొట్టివేసిన బదదు కుమారుడైన హదదు అతనికి ప్రతిగా రాజాయెను. అతని ఊరి పేరు అవీతు. [36]హదదు చనిపోయిన తరువాత మశ్రేకావాడైన శమ్లా అతనికి ప్రతిగా రాజాయెను. [37]శమ్లా చనిపోయిన తరువాత నదీతీరమందలి రహెబోతువాడైన షావూలు అతనికి ప్రతిగా రాజాయెను. [38]షావూలు చనిపోయిన తరువాత అక్బోరు కుమారుడైన బయల్ హానాను అతనికి ప్రతిగా రాజాయెను. [39]అక్బోరు కుమారుడైన బయల్ హానాను చనిపోయిన తరువాత హదరు అతనికి ప్రతిగా రాజాయెను. అతని ఊరు పేరు పాయు. అతని భార్య పేరు మహేతబేలు. ఆమె మేజాహాబు కుమార్తెయైన మత్రేదు కుమార్తె.**

**వచనము 31.** ఈ విభాగము **ఏ రాజైనను ఇశ్రాయేలీయుల మీద రాజ్య పరిపాలన చేయకమునుపు, ఎదోము దేశములో రాజ్య పరిపాలన చేసిన రాజులు** అని ఒక నిర్దేశముతో ప్రారంభమవుతుంది. ఈ వాక్యము యొక్క కాలచక్రము విషయమై, కొందరు వ్యాఖ్యాతలు నలబై సంవత్సరాల అరణ్య సంచార సమయము యొక్క ముగింపు సమీప కాలములో అని వక్కాణించారు. ఒక ఎదోము రాజుకు మోషే ఏశావు మరియు యాకోబుల ద్వారా తన సోదరత్వాన్ని గుర్తుచేస్తూ ఒక సందేశాన్ని పంపినట్లు సంఖ్యాకాండము 20:14–21 తెలుపుతుంది. వారి దేశముగుండా కనాను వెళ్లు మార్గములో సురక్షిత ప్రయాణాన్ని మోషే అభ్యర్థించెను, మరియు అతడు ఇశ్రాయేలీయులు వారి పంటను తినరని లేదా వారి నీటిని తాగారని వాగ్దానము చేసెను. మోషే స్నేహపూర్వక అభ్యర్థనకు విరుద్ధంగా, ఎదోము రాజు ఇశ్రాయేలీయుల ప్రయాణమును తోసిపుచ్చి, కటినముగా ఉత్తరమిచ్చెను. ఇశ్రాయేలీయులు ఎదోమీయుల దేశములో చొరబడకుండా ఉండుటకు అతడు బలమైన సైనిక దళమును పంపెను.

“ఏ రాజైనా ఇశ్రాయేలీయులను పాలించే ముందు” అను అర్హతను తరువాత చేర్చిన వాక్యముగా కొందరు చూశారు. రచయిత ఇశ్రాయేలులో ఒక కాలములో రాజుల పాలనలో జీవించినట్లు భాష సూచిస్తుంది. ఒకవేళ అదే ఆ సందర్భం

అయితే, ఎదోమీయులను మరియు వారి రక్షణ దళాలను జయించిన ఇశ్రాయేలీయుల రాజు మొదటివాడు గనుక, దాదాపుగా ఆ సమయం దావీదు లేదా సొలొమోను రాజరిక కాలములోనిది (2 సమూ. 8:13, 14; 1 దిన. 18:12, 13).

అయితే, బహుశా ఇశ్రాయేలు రాజులు పుట్టక ముందే మోషే వారిని గూర్చి ఈ వ్యాఖ్య వ్రాసి ఉండవచ్చు. అన్నిటికంటే, అబ్రాహాము మరియు శారా నుండి రాజులు వచ్చునని దేవుడు చాలా ముందుగానే వాగ్దానం చేసాడు (17:6, 16). యాకోబు పద్దనరాము విడిచివెళ్లినప్పుడు ఈ దైవిక వాగ్దానము అతనికి పునరావృతమైనది మరియు దేవుడు తన పేరుని "ఇశ్రాయేలు"గా మార్చాడు (35:9–11). తరువాత, దేవుని ప్రజలు వాగ్దాన దేశమునకు వెళ్లకముందే మోషే ఇశ్రాయేలీయుల యొక్క భవిష్యత్ రాజులకు వ్రాసెను; ద్వితీయోపదేశకాండము 17:14–20లో అతడు వారి పరిపాలన యొక్క దైవిక నిబంధనలను వ్రాసాడు.

దావీదు మరియు తన సంతతి ద్వార యెరూషలేములో తరువాత ఇశ్రాయేలీయులకు ఉండినట్లు ఎదోములో క్రింది రాజుల యొక్క జాబితా తండ్రి-కొడుకుల వంశక్రమమును ప్రతిబింబించదు. ఎదోము సింహాసన వారసులు వివిధ రాజధానుల నుండి పరిపాలించెను, ఇది దేశము మీద రాజవంశ పాలన కన్నా గిరిజన రాజ్యాధికారము యొక్క లక్షణముగా ఉంటుంది. "రాజు" (מֶלֶךְ, *melek*) అను పదము గిరిజన నాయకులకు బదులు జాతీయ పాలకులను పాత నిబంధనలో అనేకసార్లు ఉపయోగించబడెను (న్యాయాధి. 8:5, 12; 1 సమూ. 14:47; 1 రాజులు 20:24). బహుశా నాయకత్వము యొక్క పరాక్రమము ఆధారముగా బలమైన పురుషులను పాలనకు ఎన్నుకొనియుండవచ్చు. వారు బహుశా తమ సొంత పట్టణము నుండి ప్రతి పాలనతో, ఒక సమయ కాలములో, వివిధ గోత్రముల నుండి ఎంపిక చేయబడియుండవచ్చు.

**వచనము 32. బెయోరు కుమారుడైన బెల** మొదటి రాజు. ఇతర రాజుల వలె, అతడు ఇక్కడ మరియు 1 దినవృత్తాంతములు 1:43–51aలోని సమాంతర జాబితాలో మాత్రమే కనిపిస్తాడు. మ్రింగివేయడం" లేదా "విధ్వంసం" అని అర్థం గల, "బెల" అను పేరు, పాత నిబంధనలో ఇతరులు కూడా పెట్టుకున్నారు (46:21; సంఖ్యా. 26:38, 40; 1 దిన. 5:8; 7:6, 7; 8:1, 3). ఈ రాజు **దిన్హబాలో** పరిపాలన చేసెను, ఆ ప్రదేశము తెలియదు.

**వచనము 33.** బెలా యొక్క మరణము తరువాత, **బొస్రా వాడైన జెరహు కుమారుడగు యోబాబు** ఎదోములో పరిపాలన చేసెను. "యోబాబు" అను పేరు బైబిలులో అనేక మంది పెట్టుకున్నారు (10:29; యెహో. 11:1; 1 దిన. 1:23; 8:9, 18). "బొస్రా" తరచూ ఎదోము రాజధానికి పనిచేసింది (యెషయా 34:6; 63:1; యిర్మీయా 49:13, 22; ఆమోసు 1:12). దానియొక్క ఆధునిక పేరు బుసైరా; ఈ ప్రదేశము మృత సముద్రము యొక్క ఆగ్నేయములో ఇరువై ఐదు మైళ్ల దూరంలో పురాతన రాజ మార్గము పక్కన ఉంది.

**వచనము 34.** యోబాబు మరణము తరువాత, **తేమనీయుల దేశస్థుడైన హుషాము రాజాయెను.** పాత నిబంధనలో, "హుషాము" అను పేరు ఈ ఎదోము రాజుకు మాత్రమే కనిపిస్తుంది (36:34, 35; 1 దిన. 1:45, 46). "తేమానియుల దేశము" ఎదోములో ఒక జిల్లాను సూచిస్తుంది (36:11 వివరణను చూడండి).

**వచనము 35.** ఎదోములో పరిపాలన చేసిన తరువాత రాజుగా **బదరు కుమారుడైన హదదు** తెలుపబడెను. "హదదు" అను పేరు ఇతర బైబిలు పాత్రలకు కూడా పెట్టబడెను (25:15; 1 రాజులు 11:14), మరియు దమస్కు యొక్క అరామియ రాజు "బెన్-హదదు" ("హదదు కుమారుడు" అని అర్థము) అను శీర్షికను ఉపయోగించెను (1 రాజులు 15:18; 2 రాజులు 6:24). "హదదు" ("ఉరుము పుత్రుడు") బహుశా బయలు ("ప్రభువు"), కనానీయుల ఉరుము దేవుని యొక్క సరైన పేరైయుంటుంది. ఈ దేవుని ఆరాధన అవమానకరమైన సంతానోత్పత్తి ఆచారాలలో వ్యక్తపరుచబడింది.

హదదు అను పేరు గలిగిన ఎదోమీయుల రాజు **మోయాబు దేశములో మిద్యానును** [మిద్యానీయులను] **ఓడించెనని** తెలియపరచబడినది. తరువాత ఎదోమీయులను ఓడించిన, దావీదు క్రింద ఇశ్రాయేలు యొక్క గొప్పతనమును వక్కాణించుటకు ఇది నమోదు చేయబడినది అని చెప్పుటకు ఒక అవకాశమును కల్పిస్తుంది. హదదు యొక్క రాజధాని **అవీతు**, దానియొక్క ప్రదేశము తెలియదు.

**వచనము 36.** హదదు మరణించిన తరువాత, **మశ్రేకావాడైన శమ్లా రాజాయెను.** "శమ్లా" అను పేరు ఈ ఎదోమీయుల రాజుకే ఉపయోగించెను (36:36, 37; 1 దిన. 1:47, 48). "మశ్రేకా" అంటే "ఎంపిక చేసిన తీగల స్థలము." దాని ప్రదేశము అనిశ్చితమైనది.

**వచనము 37. యూఫ్రటిసు నది తీరమందలి రహెబోతువాడైన షావూలు** [శమ్లా] **స్థలములో రాజాయెను.** "షావూలు"నకు హెబ్రీ పదము ఇశ్రాయేలీయుల మొదటి రాజు పేరైన "సౌలు," అని కూడా లిప్యాంతరీకరణ చేయవచ్చు (1 సమూ. 9:2). "యూఫ్రటీసు నదితీరమందలి రహెబోతు" అను వాక్యము భౌగోళిక కష్టమును విసిరింది, ఎందుకనగా ఈ సందర్భము ఎదోము దేశమును వివరిస్తుంది. NASBలో, "యూఫ్రటీసు" అనునది ఇటాలిక్ లో వున్నది, అనువాదకులచే అది చేర్చబడినట్లు కనిపిస్తుంది. "నది" (הַנָּהָר, *hannahar*) స్వయముగా హెబ్రీ వాక్యములో ఉన్నప్పుడు, అది తరచూ యూఫ్రటీసును సూచిస్తుంది (31:21; నిర్గమ. 23:31; సంఖ్యా. 22:5; యెహో. 24:14 చూడండి). ఏదేమైనా, ఈ సందర్భములో, ఎదోము దగ్గర లేదా ఎదోములో ఉన్న నదిని అర్థించుటకు ఈ పదము కనబడుతుంది. అనేక ప్రదేశములు సూచింపబడినవి, కానీ స్థలము అనిశ్చితముగా ఉన్నది. అనేక అవకాశాలలో ఒకటి ఏమిటంటే నెగెబులో "రహెబోతు" అను ఇస్సాకు పేరు పెట్టిన స్థలము; అది వాదికి తరువాత ఉన్నది (26:22 పై ఉన్న వ్యాఖ్యలు చూడుము).

**వచనము 38.** తరువాతి ఎదోమీయుల **రాజు** ఎవరనగా **అక్బోరు కుమారుడైన**

**బయల్ హానాను.** అతని పేరునకు అర్థము "బయల్ దయగలవాడు." పాత నిబంధనలో ఇంకొక వ్యక్తి, దావీదు కాలములో ఒక తోటమాలి, ఈ పేరుచే పిలువబడెను (1 దిన. 27:28). 36:38లో, బయల్ హానాను యొక్క మూలము లేదా పాలనతో ఏ స్థలము చేర్చబడలేదు.

**వచనము 39.** నమోదు చేయబడిన చివరి రాజు **హదరు**, కానీ తన పేరుకు సరైన అక్షరక్రమము 1 దినవృత్తాంతములు 1:50 ఉన్నట్లుగా, "హదదు." "హదరు" మరియు "హదదు"కు మధ్య ఉన్న అయోమయమునకు కారణమేమనగా హెబ్రీ అక్షరములైన *daleth* (ד, *d*) మరియు *resh* (ר, *r*) అనునవి సరూపముగానున్నవి. "హదదు" సరైనదైతే, 35వ వచనములో ఉన్నవానివలె ఈ రాజు పేరును లేదా శీర్షికను పంచుకొనెను.

ఈ రెండవ "హదదు" (లేదా "హదరు") దావీదు సమయములో, ఎదోమీయుల యోవాబును చంపి ఐగుప్తునకు పారిపోయిన యువకుడై యుండవచ్చు. దావీదు మరణించినప్పుడు, అదే వ్యక్తి ఎదోముకు తిరిగి వచ్చి మరియు తన రాజ్యమునకు వ్యతిరేకముగా తిరుగుబాటును గందరగోళమును పుట్టించి సొలొమోనుకు ఇబ్బంది కలిగించెను (1 రాజులు 11:14–22, 25).[18]

హదదు యొక్క నివాసము **పాయులో** ఉన్నది, కానీ ఈ **పట్టణము** యొక్క స్థలము తెలియదు. **అతని భార్య పేరు మహేతబేలు**, అనగా "దేవుని [*'El*] ప్రయోజనములు." స్పష్టముగా, ఆమె సమాజములో ఒక విలక్షణ మహిళ, ఆమె **మేజాహాబు కుమార్తెయైన మత్రేదు కుమార్తె** అని మరింతగా వివరించబడినది.

## ఎదోము యొక్క నాయకులు (36:40–43)

**[40]మరియు వారివారి వంశముల ప్రకారము వారివారి స్థలములో వారివారి పేరుల చొప్పున ఏశావు సంతానపు నాయకుల పేరు లేవనగా తిమ్నా నాయకుడు అల్వా నాయకుడు యతేతు నాయకుడు [41]అహోలీబామా నాయకుడు ఏలా నాయకుడు పీనోను నాయకుడు [42]కనజు నాయకుడు తేమాను నాయకుడు మిబ్సారు నాయకుడు [43]మగ్దీయేలు నాయకుడు ఈరాము నాయకుడు. వీరు తమ తమ స్వాస్థ్యమైన దేశమందు తమతమ నివాస స్థలముల ప్రకారము ఎదోము నాయకులు. ఏశావు ఎదోమీయులకు మూల పురుషుడు.**

**వచనములు 40–43. ఏశావు సంతానము నుండి** అదనపు **నాయకులు** ఈ వచనములలో తెలపబడినారు. **వారి యొక్క కుటుంబముల**[19] మరియు వారి భౌగోలిక **స్థలముల** ప్రకారం వారికి పేర్లు పెట్టబడెను.

36:40–43తో రెండు సమస్యలు కలిగి ఉన్నాయి. ఒకటి ఈ జాబితాలో ఉన్న నాయకులను 36:15–19లో ఉన్న వారితో ఎలా పోల్చాలో తెలుసుకోవడం. రెండవది వారు 36:31–39 వాక్యాలలో ఉన్న రాజులతో సరిపోలుటలేదు. నిజానికి,

ఏడు పేర్లు ఈ అధ్యాయములో మొదటిసారి కనిపిస్తాయి: **ఆల్వా, యతేతు, ఏలా, పీనోను,**[20] **మిబ్సారు,**[21] **మగ్దీయేలు,** మరియు **ఈరాము.** ఇతర నాలుగు పేర్లు ముందు ఉపయోగించబడినవే—మరియు వాటిలో యిద్దరు స్త్రీలను సూచిస్తున్నాయి. **తిమ్నా** (36:40) ఎలీఫజు యొక్క ఒక ఉపపత్ని (36:12) మరియు శేయీరు కుమారుడైన, లోతాను యొక్క ఒక సహోదరి (36:22). **అహోలీబామా** (36:41) అనా మరియు ఏశావు యొక్క భార్య యొక్క కుమార్తెకు పెట్టిన పేరు (36:2, 5, 14, 18, 24) అలాగే మరో అనా కుమార్తె (36:25). **కనజు** మరియు **తేమాను** (36:42) ముందుగా ఎలీఫజు కుమారులుగా తెలుపబడినారు (36:11), మరియు ఎదోమీయుల నాయకులతో కుడా వారి పేర్లు ప్రస్తావించబడెను (36:15).

వ్యాఖ్యాతలు ఈ పేర్లు ఈ అధ్యాయములో ఎలా సరిపోతాయి అనుదానిని గూర్చి అనేకమైన ప్రతిపాదనలు చేసారు. అత్యంత సంతృప్తికరమైన వివరణ ఏమిటంటే, ఈ చివరి జాబితాలో పేర్లు వంశాలను సూచిస్తుండగా, అవి ఎదోము రాజ్యములో పరిపాలనా జిల్లాల పేర్లు కూడా.[22] **తమ తమ స్వాస్థ్యమైన దేశమందు తమ తమ నివాస స్థలముల ప్రకారము** నాయకులు తెలుపబడినారు.

## అన్వయము

### ఏశావుకు దేవుని యొక్క నమ్మకత్వము (అధ్యాయము 36)

*అబ్రాహాము యొక్క సంతానమైయుండి, ఎక్కువ సంపద మరియు ఎక్కువ సంతతితో పాటు, ఏశావు దేవుని నుండి సమృద్ధిగా దీవెనలు పొందెను.* మెసొపొతమియలోని తన ఇంటిని విడిచి కనాను వెళ్లుటకు దేవుడు అబ్రాహామును పిలిచినప్పుడు, ఆకాశనక్షత్రముల వలె లేదా సముద్రతీరమందలి యిసుకవలె (15:5; 22:17) "నీవు అనేక జనములకు తండ్రివగుదువు" (17:4, 5) అనునది అసలు వాగ్దానము యొక్క ప్రాముఖ్యమైన భాగము. "నీలో నుండి రాజులు వచ్చెదరు" అని తరువాత దేవుడు చెప్పెను (17:6; చూడండి 17:16). ఏశావులో మరియు తన భవిష్యత్తులో ఈ వాగ్దానము యొక్క సగ భాగము ఎలా నెరవేరినదో 36వ అధ్యాయము వివరిస్తుంది. వారు అనేకమంది అయిరి, అనేక గొర్రెల మందలను మరియు పశువుల మందలను స్వాధీనపరచుకొనిరి, మరియు వారిని సంరక్షించుటకు అనేకమంది సేవకులుండిరి (32:6; 33:1, 9—11; 36:6—8). అబ్రాహామునకు దేవుని యొక్క వాగ్దానము మూలముగా, అతడు తన జీవితములో యెహోవాకు చోటియ్యని భక్తిహీనుడైన మరియు అనైతికమైన మనుష్యుడు అయినప్పటికీ, ఏశావు దేవుని యొక్క ఈ దీవెనలను పొందెను (హెబ్రీ. 12:16).

అన్య కనానీయ స్త్రీలను వివాహము చేసుకొనుట వలన, ఏశావు తన

తల్లియైన, రిబ్కాకు దుఃఖము కలిగించెను (27:46). దేవుని గౌరవించుటలో విఫలమయిన వారికి మూలపురుషుడు అవటమే కాకుండా యెహోవాను సేవించే ప్రజలకు ద్వేషమును వ్యక్తపరచే వానిగా ఈ నిర్ణయము దారితీసినది. వారియొక్క దేశము గుండా కనాను చేరుటకు సురక్షిత ప్రయాణము కొరకు ఇశ్రాయేలీయులు వేడుకొనినప్పుడు, ఆ అరణ్యములో ఇది స్పష్టమైనది. వారి సంబంధమును అబ్రాహాము మరియు ఇస్సాకు యొక్క తోటి సంతతిగా పరిగణించమని అతనిని అడుగుతూ, వారు ఎదోము రాజుకు సందేశమును పంపిరి. అతిథి సత్కారాల ప్రత్యుత్తరమును పంపుటకు బదులుగా, తన యొక్క దేశము గుండా వారు వెళ్లుటకు ప్రయత్నిస్తే యుద్ధముతో ఇశ్రాయేలీయులను ఎదోము రాజు భయపెట్టెను. వారి యొక్క వాగ్దానభూమి మార్గములో ఎదోము దేశము చుట్టూ ఉన్న వ్యతిరేకదిశలో వెళ్లుటకు ఇశ్రాయేలీ ప్రజలను బలవంతపెట్టుటకు, వారిని దూరముగా ఉంచుటకు అతడు బలమైన సైన్యమును పంపెను (సంఖ్యా. 20:14–21). ఈ అసహోదరత్వ చర్య వచ్చిన శతాబ్దాలుగా రెండు ప్రాంతాల ప్రజల మధ్య ఉన్న మంచి సంబంధమును నిరోధించినది.

*వాటిని సరిగ్గా ఉపయోగించనందున దేవుని యొక్క దీవెనలు శాపముగా మారినవి.* సంవత్సరములు గతించగా, ఇశ్రాయేలులో "ఏ రాజు రాజ్యపరిపాలన చేయకముందు" ఎదోము దేశములో రాజుల క్రమమును ఉత్పత్తి చేస్తూ, ఎదోము ప్రజలు బలముగా ఎదిగారు (36:31). చివరికి, వారు, ఇశ్రాయేలీయుల చుట్టూ ఉన్న ఇతర దేశములతో కలిసి ముప్పుగా కనబడిరి. ఫలితముగా, జనముల వలె ఉండదలచి, తమకు ముందు పోయి మరియు వారి యుద్ధములు జరిగించుటకు రాజు కావలెనని ఇశ్రాయేలు ప్రజలు, సమూయేలును అడిగిరి (1 సమూ. 8:5, 20). ఈ పట్టుబట్టిన అభ్యర్థన ఇశ్రాయేలులో రాచరిక స్థాపనకు దారితీసినది. ఏశావు నుండి వచ్చిన వారికంటే కూడా యాకోబు యొక్క సంతతిని దేవుడు గొప్ప జనముగా లేపెను. ఎదోమీయులకు వ్యతిరేకముగా సౌలు ఇశ్రాయేలీయులను విజయవంతమైన యుద్ధములో నడిపించెను (1 సమూ. 14:47), మరియు వారిని, వారి దేశములోని సైనిక దళములను దావీదు అణచివేసెను (సంఖ్యా. 24:17, 18; 2 సమూ. 8:14; 1 దిన. 18:13). ఈ విజయములలో, రిబ్కా మీదనున్న దేవుని యొక్క ప్రవచనము నెరవేరుట మొదలుపెట్టెను. ఆమె ఇద్దరి కుమారులు, ఏశావు మరియు యాకోబు, దావీదు యొక్క సమయము వచ్చేసరికి, "రెండు దేశములైరి"; ఒకటి "ఇంకొక దానికంటే బలమైనది," మరియు "పెద్దవాడు" (ఏశావు సంతతియైన, ఎదోమీయులు) "చిన్నవానికి సేవ చేయుటకు" చేయబడెను (యాకోబు సంతతియైన, ఇశ్రాయేలీయులు) (25:22–26; 27:37–40 చూడండి).

తరాలుగా, ఇశ్రాయేలు మరియు ఎదోముల మధ్య సంబంధము తరచూ రెండు ప్రాంతాల ప్రజల మధ్య యుద్ధానికి ద్వారాలు తెరచిన నిరంతర సంఘర్షణగా ఉండేది. క్రీ.పూ. 586లో యెరూషలేమును బబులోను నాశనము చేసినప్పుడు

సంతోషించడమే కాక సహాయము చేసిన ఎదోమీయులకు, దేవుని ప్రవక్తలు పదునైన సందేశములను తెలియజేసిరి (కీర్త. 137:7; యెష. 34:5–10; విలాప. 4:21, 22; యెహె. 35:3–15). ఈ ద్రోహానికి ప్రతిస్పందనగా, ఓబద్యా పుస్తకము ఒక ప్రాథమిక సందేశమును కలిగియుంది: "నీ సహోదరులైన యాకోబుకు నీవు చేసిన బలత్కారమును బట్టి" ఎదోము మీదకు వచ్చు నాశనము (ఓబద్యా 10).

విషాదముగా, ఏశావు తన తరువాత జీవితములో ఆనందించిన సమాధానమైన సంబంధమును మరియు యాకోబు యొక్క సయోధ్య కన్నీటిని ఎదోమీయులు మరచిపోయిరి (33:1–17; 35:28, 29). వారు దేవుని నుండి వెనుకకు తిరుగక మరియు తన ప్రజలను(ఇశ్రాయేలీయులను) ద్వేషించకపోయి ఉంటే—వారి చరిత్ర దీవెనలతో మరియు నిరీక్షణతో నిండినదై—పేరుగా ఉండేది. శతాబ్దములుగా ఎదోమీయులతో ఉన్న ఇశ్రాయేలీయుల యొక్క వ్యవహారము నిర్దోషమైనది, కానీ దేవుని తీర్పు ఏమిటంటే వారి తమ్ముడైన యాకోబు (ఇశ్రాయేలు) మీదనున్న శాశ్వతమైన అసంతృప్తి వలన పెద్ద నింద ఎదోమీయుల మీద పడినది. ఆయన చెప్పెను, "మూడుసార్లు నాలుగు సార్లు చేసిన దోషములను బట్టి నేను తప్పకుండా వానిని శిక్షింతును, ఎందుకనగా తన సహోదరుని వాడు ఖడ్గముతో చీల్చెను . . ." (ఆమోసు 1:11, 12). ఎదోమీయులు దేవుని దీవెనలను శాపముగా మార్చుకొనిరి మరియు చరిత్ర నుండి తొలగింపబడిరి.

*దేవుని కృపాసన్నిధి ఎన్నుకొనబడని ప్రజల మధ్య స్పష్టముగా కొనసాగుట.* దేవుని ఎన్నిక వ్యక్తులకు షరతులు లేని రక్షణను హామీ చేయకపోగా, ఎన్నిక లేకపోవుట షరతులు లేకుండా వారిపై శిక్షను నిశ్చయించదు. వారి జీవితము యొక్క దిశను ఎన్నుకొనే సామర్థ్యము మరియు తీర్మానము వ్యక్తులకు ఉన్నది: దేవున్ని గౌరవించి మరియు ఆయనను సేవించాలో లేదా ఆయనను తిరస్కరించి మరియు ఇతర దేవుళ్లను, "స్వయం" దేవునితో కలిపి సేవించాలో అనునది ఒక్కొక్క వ్యక్తి తీర్మానించుకోవలెను. ఎన్నుకొనబడిన మరియు ఎన్నుకొనబడని ప్రజలకు ఇదే సూత్రము వర్తిస్తుంది. స్పష్టముగా, బైబిలు సమయములో ఉన్న ఇశ్రాయేలీయులందరూ (యాకోబు కుమారుల యొక్క సంతతి), వారి యొక్క జీవితములు ఎలా జీవించారో అను దానితో నిమిత్తము లేకుండా- పుట్టుకతోనే దేవుడు ఎన్నుకొనిన జనముగా రక్షింపబడలేదు (నిర్గమ. 32:1–8, 25–28; సంఖ్యా. 25:1–9; మత్త. 23:13–39; హెబ్రీ. 3:7–19; 4:1–7). అలాగుననే, ఎన్నుకొనబడని కుటుంబమైన ఏశావునకు పుట్టినందు మాత్రమున ఎదోమీయులందరూ విచారకరముగా శాశ్వతముగా నశింపబడలేదు.

ఉదాహరణకు, యోబు, ఊజు దేశస్థుడు. ఆదికాండము 36:28 ప్రకారము, ఊజు దీషాను కుమారుడు మరియు హోరియుడైన శేయీరు మనుమడు (1 దిన. 1:42 చూడండి). వీరు ఎదోము దేశమందలి ప్రారంభ నివాసులు (36:21). యోబు యాకోబు యొక్క సంతతి కానప్పటికిని మరియు ఎదోమీయుడైనా, అతడు

“యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించు” వానిగా పరిగణించబడెను (యోబు 1:1). సంపదకు సంబంధించి, “తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడు” (యోబు 1:3). ఈ మనుష్యుడు పనివారిని, సొత్తును, మరియు పిల్లలను పోగొట్టుకున్నప్పటికినీ, అతడు నేల మట్టుకు సాష్టాంగపడి దేవునిని ఆరాధించెను. అందువలన, క్రొత్త నిబంధన యోబుని పొగుడుట మరియు “ఆశీర్వదింపబడినవానిగా” ఎంచుట అనునది ఆశ్చర్యము కాదు. చివరిలో, దేవుడు అతనిపై సమృద్ధి కనికరమును చూపెను (యాకోబు 5:11).

ఇంకొక ఇశ్రాయేలీయుడు కానివాడు నిజ దేవుని తెలుసుకొనిన యోబు స్నేహితుడైన ఎలీఫజు.[23] అతని ఆపదలలో మరియు దుఃఖములో యోబును ఓదార్చుటకు ప్రయత్నించిన ముగ్గురు మనుష్యులలో అతడొకడు (యోబు 2:11). యోబు లేదా అతని స్నేహితులు దేవుని మార్గములను గూర్చి ఖచ్చితమైన అవగాహన కలిగి లేరు, లేదా నీతిమంతుడైన మనుష్యుడు ఎందుకు అంతగా బాధపడవలెను; ఇంకా, ఈ విషయాల్లో వారికి అజ్ఞానము ఉన్నప్పటికిని, వారు దేవునిలో గట్టి విశ్వాసము కలిగియున్నారు.

ప్రజలవలె, కనానీయులు మరియు వారి చుట్టూ ఉన్న ఇతర జనములు చేసే విధముగా, ఎదోమీయులు దేవుళ్లను మరియు సంతానోత్పత్తి యొక్క దేవతలను ఆరాధిస్తూ విగ్రహారాధనకు వెళ్లిరి. పురాతన ఎదోమీయుల ఆవాసాలలో శిథిలాల నడుమ కుండలు మరియు ఫలకాలపై దేవతల పేర్లు చెక్కబడిన ముడి చిత్రాలను పురాతత్వ శాస్త్రజ్ఞుడు కనుగొనెను.[24] ఎదోమీయుల మధ్య విరిగిన విశ్వాసము యొక్క గొలుసును ఎక్కడ లేదా ఎప్పుడు యోబు మరియు తన స్నేహితులు కలిగియున్నారు? మనకు చెప్పబడలేదు, వారు ఎన్నుకొనబడని ప్రజలైనప్పటికిని, ఏశావు యొక్క కొంతమంది సంతతి మధ్య దేవుని యొక్క కృపను కనుగొందుమని మనకు తెలుసు.

ఈ లోకములో యేసుక్రీస్తు యొక్క రాకతో, ఎన్నిక అను భావన ఆకాశము క్రింద అన్ని జనములు ఎవరైతే తనను అనుసరించుటకు ఎంపిక చేసుకుంటారో వారిని చేర్చేందుకు విస్తరించబడినది. “ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమునుగూర్చిన అనుభవజ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను” అని పౌలు చెప్పెను (1 తిమో. 2:4–6).

సూచనలు

[1]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 375–76. [2]శాస్త్రులు వారి రాతప్రతుల నుండి లోపాలు తొలగించుటకు అసాధారణ చర్యలు చేపట్టిరి; అయితే, వారు కొన్నిసార్లు పొరపాట్లు చేసారు. నిజానికి, హెబ్రీ వాక్యాలకు వ్రాతపూర్వక అచ్చులు లేవు. అంతే కాకుండా, "కుమారుడు" మరియు "కుమార్తె" కొరకు ఉన్న పదాలు అదే మొదటి హల్లు కలిగి ఉన్నాయి: ב (*b*) ఆకరి *అక్షరాలు,* ן (*n*) మరియు ת (*th*) అయినప్పటికీ అవి భిన్నంగా ఉంటాయి, వంశావళి జాబితాలో పనిచేసిన ఒక శాస్త్రుడు హెబ్రీ בן (*bn*, "కుమారుడు") as בת (*bth*, "కుమార్తె")ని తప్పుగా చదివి ఉండవచ్చు. [3]Willis, 376; and Adrianus van Selms, "Hivites," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:724. [4]Ulrich Hübner, "Eliphaz," in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 2:471. [5]చాలా సంవత్సరములకు ముందు ఇదే పరిస్థితి అబ్రాహాము నుండి లోతు విడిపోవుటకు దారితీసినది (13:5–12). [6]Ernst Axel Knauf, "Teman," in *The Anchor Bible Dictionary*, 6:347–48. [7]J. Kenneth Kuntz, "Kenaz," in *The Anchor Bible Dictionary*, 4:17. [8]36:16 ప్రకారము, కోరహు అను పేరు గలిగిన ఏడవ కుమారుడు కూడా ఎలీఫజునకు జన్మించెను. [9]Josephus *Antiquities* 2.1.2. [10]19:30–38లోని మోయాబీయుల మరియు అమోనీయుల మూలాల కథను సరిపోల్చండి.

[11]Gerard Van Groningen, "זָרַח," in *TWOT*, 1:251. [12]Jack B. Scott, "אַלֻּף," in *TWOT*, 1:48. [13]*'Allup*కు వేరే ప్రయోగములు కలవు. ఉదాహరణకు, జెకర్యా 9:7 మరియు 12:5, 6లో ఆ పదము యూదా కుటుంబములను సూచిస్తూ "తెగలుగా" అనువదించబడినది. [14]Kenneth A. Mathews, *Genesis 11:27—50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 653. ఇంకొక అవకాశము ఏమిటంటే హోరీయులు గనులు త్రవ్వేవారు. (Derek Kidner, *Genesis: An Introduction and Commentary*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1967], 178.) [15]D. J. Wiseman, "Shobal," in *The New Bible Dictionary*, ed. J. D. Douglas (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1962), 1182. [16]Mathews, 654. [17]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 630. [18]George Rice Hovey and R. K. Harrison, "Hadad," in *The International Standard Bible Encyclopedia*, 2:590. [19]హెబ్రీ పదము מִשְׁפָּחָה (*mishpachah*) ఒక కుటుంబమును సూచిస్తుంది; ఏదేమైనా, కొన్ని భాషాంతరములలో "తెగలుగా" పిలువబడే, పెద్ద కుటుంబ సమూహాలను తరచూ అది సూచిస్తుంది (36:40; NIV; ESV). (Hermann J. Austel, "מִשְׁפָּחָה," in *TWOT*, 2:946–47.) [20]"పీనోను" "పూనోను" అను పేరును ప్రతిబింబించవచ్చు (సంఖ్యా. 33:42, 43), అది మృత సముద్రమునకు ముప్పై మైళ్ల దక్షిణాన ఉన్న మైనింగ్ ప్రాంతమును సూచిస్తుంది. ఈ రోజు అది ఫెయినన్ గా తెలియబడుతుంది.

[21]"మిబ్సారు" అనగా "కోట." ఈ పేరు బోస్రా లేదా పెట్రాను సూచిస్తుందని కొందరు తెలిపారు. [22]Bruce K. Waltke, *Genesis: A Commentary* (Grand Rapids, Mich.:

Zondervan Publishers, 2001), 487. [23]ఎలీఫజు అను పేరు ఎదోమీయుల జాబితాలో కూడా కనబడుతుంది (36:10). [24]Burton MacDonald, "Edom," in *The International Standard Bible Encyclopedia*, 2:20.